




మనం

కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

మంగళవారం | 20 | జూన్ | 2023 | పేజీలు : 10


## ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా

# హరితహారం కార్యక్రమం

**ఒకే రోజు 6లక్షల మొక్కలు నాటేందుకు శ్రీకారం**

**జిల్లాలో 44 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యం**

**హరితహారం లో కరీంనగర్‌కు రాష్ట్రస్థాయి ఉత్తమ కార్పొరేషన్ అవార్డు**

**రాష్ట్ర బీసీ సంక్షేమ,పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**





కరీంనగర్ బ్యూరో, జూన్19( మనం న్యూస్): ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా, ఆరోగ్యవంతమైన తెలంగాణగా మార్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హరితహారం కార్యక్రమం చేపట్టారని రాష్ట్ర బీసీ సంక్షేమం పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.సోమవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 7వ డివిజన్ తీగల వంతెన వద్ద హరిత దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు గా భావించి ఆకుపచ్చని తెలంగాణను ఆవిష్కరించడమే లక్ష్యంగా జులై 3, 2015 సంవత్సరంలో తెలంగాణకు హరితహారం కార్యక్రమమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు.

రాష్ట్రం ఏర్పడిన నాటినుండి కోట్లాది మొక్కలు నాటి సంరక్షించడంతో పచ్చదనం ఫరిఢ విల్లుతున్నదని అన్నారు. ప్రతి గ్రామంలో ఒక నర్సరీ, పల్లె ప్రకృతి వనం, బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటుచేసి పచ్చదనం పెంచడం జరుగుతుందన్నారు. 2023 సంవత్సరంలో జిల్లాలో 9వ విడత హరితహారం కార్యక్రమంలో 44 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్వహించడం జరిగిందన్నారు. సోమవారం ఒకే రోజు 6లక్షల మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుకు లక్షలాది మొక్కలు నాటి భావితారాలకు అందివ్వాలని మంత్రి తెలిపారు.ఈనెల 21న రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ కేబుల్ బ్రిడ్జిను ప్రారంభించనున్నారని ఇట్టి కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్, నగర మేయర్ వై. సునీల్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, డి ఈ మాసూద్, కార్పొరేటర్లు ఆకుల పద్మ ప్రకాష్, కోల మాలతి సంపత్, ప్రజా ప్రతినిధులు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

---

## హరిత హారం దేశానికే రోల్ మోడల్

**ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**




2 లో


## బిజెపి, బిఆర్ఎస్‌లవి అవినీతి సంబంధాలు

**మద్యం కేసులో కవితను ఎందుకు అరెస్టు చేయలేదో బండి స్పష్టం చేయాలి**

**కాంగ్రెస్‌ను బలహీనపర్చేందుకు బిఆర్ఎస్, బిజెపిల కుట్రలు**

**కెసిఆర్ దర్శకత్వంలోనే సంజయ్ పలుకులు**

**బండి పాదయాత్రకు పెట్టుబడి కెసిఆర్‌దే**

**మాజీ ఎంపి పొన్నం ఫైర్**



## వేములవాడ రాజన్నసేవకు తరలిన భక్తబృందం



వీణవంక-జూన్19(మనం న్యూస్) : మండలంలోని మామిడాలపల్లి గ్రామానికి చెందిన 12మంది మహిళ భక్త బృందం సోమవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి సేవ నిమిత్తం తరలివెళ్లారు. ఇదే స్ఫూర్తిగా రాబోయే రోజుల్లో తిరుమల శ్రీవారి సేవకు తరలివెళ్తామని భక్తబృందం ఆశాభావం వ్యక్తం చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉదయ్‌నందన్‌రెడ్డి

వీణవంక-జూన్19(మనం న్యూస్) : మండలకేంద్రానికి చెందిన లోకిని రాజమ్మ అనారోగ్యకారణాలతో ఇటీవల మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న యుప్‌టీవి అధినేత పాడి ఉదయ్‌నందన్‌రెడ్డి రాజమ్మ మృతి పట్ల తన ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేసి తన అనుచరులతో ఐదువేల రూపాయలను ఆర్థికసహాయంగా వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్‌సభ్యులు అబ్దుల్ హమీద్, మాజీ జడ్పీటిసి దాసారపు ప్రభాకర్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, వెన్నంపల్లినారాయణ, చిట్టి,కుమార్, శేఖర్, రమేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మోడల్‌స్కూల్‌లో తెలంగాణ విద్యాదినోత్సవం

వీణవంక-జూన్19(మనం న్యూస్) : మండలంలోని ఘన్ముక్ల గ్రామంలో గల మోడల్ స్కూల్ లో నేడు (మంగళవారం) తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా పాఠశాలలో తెలంగాణ విద్యాదినోత్సవాన్ని నిర్వహించబడునని పాఠశాల ప్రిన్సిపాల్ డా॥ ఎ. వేణుగోపాల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7:30 గంటలకు ర్యాలీ,9:30గంటల నుండి 11గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మొక్కలు నాటిన కస్తూర్బా విద్యార్థినీలు



వీణవంక-జూన్19(మనం న్యూస్) : తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం హరితమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థినీలు హరితహారం నర్సరీని సందర్శించి వివిధ రకాల మొక్కల గూర్చి అడిగి తెలుసుకొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎలిగేటి లావణ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పచ్చదనంతో తెలంగాణ సస్యశ్యామలం

**- బంగారు భవిష్యత్తు కోసం మొక్కలు నాటుదాం**

**- నీడ పండ్లను ఇచ్చే మొక్కలను నాటాలి**

**- ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి**



సుల్తానాబాద్,జూన్ 19 మనం న్యూస్ ః తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ అమలుచేస్తున్న హరితహారం తెలంగాణ రాష్ట్రం పచ్చదనంతో సశ్యాసామలంగా దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో డి86 కాలువ గట్టుపైన సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలను నాటారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కి పుష్పగుచ్ఛం అందించి స్థానిక ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా హరితహారంలో లక్షలాది మొక్కలను నాటి బీడువారిన భూములను పచ్చదనంతో కళకళలాడే విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. మొక్కలను నాటి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా పెంచాలని,తద్వారా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు సమృద్ధిగా చేతి కంది రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. గతంలో ఇచ్చిన మాదిరిగానే ఈ ఏడాది కూడా గ్రామాల్లో అధికారుల నిర్ధారణ ప్రకారము పండ్లు,నీడ నిచ్చే మొక్కలను పంపిణీ చేస్తామన్నారు. గ్రామాల్లో ప్రతి నాలుగు అడుగులకు ఒక మొక్కను నాటే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. అదే కాకుండా రాష్ట్రంలో సబ్బండ వర్గాల కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి అమలు చేస్తుందన్నారు.బంగారు తెలంగాణ కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కి మరోసారి మీ అందరి ఆశీర్వాదం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా కో ఆర్డినేటర్ కాసర్ల అనంతరెడ్డి,ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు,ఎఎంసి చైర్మెన్ బుర్ర మౌనిక శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్‌రావు,కన్వీనర్ దీకొండ భూమేష్,సర్పంచ్ కాసర్ల అంజలి,ఎంపిటిసి నిర్మల ఓదెలు,ఉపసర్పంచ్ రాజు,జాగృతి కన్వీనర్ బొంకూరి ఐలయ్య, రైతు బంధు కన్వీనర్ శ్రీనివాస్‌రావు, ప్రశాంత్,బోయిని ముత్యాల,గ్రామశాఖ అధ్యక్షుడు సదయ్య, శ్రీనివాస్ ,సతీష్,కిషన్‌రావు,పోచాలు,గ్రామపాలకవర్గ,ఎంపిడిఓ,ఎంఈవో,ఎవో,ఎంపిఓ,వివిధ శాఖల అధికారులు,ఏఎన్‌ఎంలు,అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, గ్రామస్థులు,బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భీమా కుటుంబాన్ని కాపాడుతుంది

**యు బి ఐ కరీంనగర్ రీజనల్ హెడ్ డి. అపర్ణరెడ్డి**



మంచిర్యాల్, జూన్ 19 (మనం న్యూస్ )మనం చేసే భీమా మన కుటుంబాన్ని కాపాడుతుందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంనగర్ రీజనల్ హెడ్ డి. అపర్ణరెడ్డి అన్నారు. సోమవారం సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జి.ఎం. సంజీవరెడ్డితో కలిసి ఆర్ కె-7 గనిలో బదిలీ వర్కర్ గా పని చేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మోరె రమేష్ తల్లి ప్రమీలకు సోమవారం 74 లక్షల రూపాయల భీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగాఅపర్ణరెడ్డి మాట్లాడుతూ మృతుడు మోరె రమేష్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారుడు అయి ఉండి శాలరీ అకౌంట్ (యు.ఎస్.ఎస్.ఎ. 2, 3) కలిగి ఉన్నందున 55 లక్షల ఉచిత ప్రమాద భీమా సౌకర్యంతో పాటు సంవత్సరానికి 313 రూపాయల నామమాత్ర ప్రీమియంతో అదనంగా 30 లక్షల ప్రమాద భీమా సౌకర్యం మొత్తం కలిపి 85 లక్షల ప్రమాద భీమా సౌకర్యం అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ అవకాశాన్ని సింగరేణి ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని తెలిపారు. గడచిన 2 సంవత్సరాల కాలంలో వివిధ ప్రమాదాలలో మరణించిన 9 మంది సింగరేణి ఉద్యోగస్తులకు 3 కోట్ల 45 లక్షల రూపాయల భీమా మొత్తాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో శాలరీ అకౌంట్ ప్రయోజనాలే కాకుండా వ్యక్తిగత రుణాలు, వాహనాలు రుణాలు, గృహ రుణాలు, సింగరేణి ఉద్యోగస్తుల పిల్లలకు విద్య రుణాలు, వ్యాపార రుణాలు, బంగారు ఆభరణాల పైన తక్కువ వడ్డీతోనే బంగారు రుణాలు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ డిప్యూటీ రీజనల్ హెడ్ మురళికృష్ణ, మంచిర్యాల లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ తిరుపతి, రామకృష్ణాపూర్ శాఖ శాఖ మేనేజర్ సంతోష్, అర్కె-7 గని మేనేజర్ సాయిప్రసాద్, యూనియన్ బ్యాంక్ ఇండియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మాల మహానాడు మందమర్రి పట్టణ కమిటీ ఎన్నిక

**పట్టణ అధ్యక్షులుగా దాసరి రామన్న నియామకం**



మందమర్రి ,జూన్ 19 (మనం న్యూస్)జాతీయ మాల మహానాడు అధ్యక్షులు అద్దంకి దయాకర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గజెల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణ కమిటీని సోమవారం స్థానిక మంజునాథ గార్డెన్ లో కమిటీని ప్రకటించారు.మందమర్రి పట్టణ గౌరవ అధ్యక్షులుగా దార బిక్షపతి , పట్టణ అధ్యక్షులుగా దాసరి రాములు,వర్కింగ్ ప్రెసిడెంట్ కోడెం శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శిగా ఏడుకోల పవన్ కుమార్ , ఉపాధ్యక్షులుగా వెల్తూరి శ్రీనివాస్ లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జై భీమ్ సైనిక్ దళ్ అధ్యక్షులు ఆసాది పురుషోత్తం . రాష్ట్ర ఉపాధ్యక్షులు జూపాక సుధీర్. రాష్ట్ర కార్యదర్శి పాల్తెపు శంకరయ్య . రాష్ట్ర ప్రచార కార్యదర్శి పలిగిరి కనకరాజు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంతపురి జనార్ధన్ . ఎర్రోళ్ల నరేష్ .సొల్లు శ్రీనివాస్.మాల మహానాడు నాయకులు పల్లె నర్సింగ్, పైడిమల్ల నర్సింగ్, మొయ్య రాంబాబు, మార్త కుమారస్వామి, భావన్ష వీరస్వామి, కోడిపెల్లి రాజయ్య.రౌతు ప్రేమ్ కుమార్. నాగుల దుర్గయ్య .నాగుల నారాయణ .గొర్రె రాజేంద్రప్రసాద్. కొప్పుల బాపు.బండ రవి, మొగురం శ్రీనివాస్, రెడ్డిమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లే జీవానాధారం ..



వీణవంక-జూన్19(మనం న్యూస్) : మండలంలోని శ్రీరాములపేట గ్రామంలో హరితఉత్సవ కార్యక్రమంలో భాగంగా రైతు బొబ్బల విజెందర్‌రెడ్డి బెనిఫిషరీ ల్యాండ్‌లో మునగ ప్లాంటేషన్ ను సోమవారం గ్రామ సర్పంచ్ కొల్లూరి సంధ్య బాపురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లే జీవానాధారం అని, ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొబ్బల దామోదర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి దాసరి వీరప్రతాప్, ఎంపిటిసి సంగ స్వరూప, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు స్వర్ణారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ సరిత ,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్‌లవి అవినీతి సంబంధాలు

కరీంనగర్ బ్యూరో, జూన్ 19 (మనం న్యూస్): '' బిఆర్ఎస్, బిఆర్ఎస్‌లు చీకటి ఒప్పందాలు చేసుకుని, అవినీతి సంబంధాలు కొనసాగిస్తున్నాయి.. కాంగ్రెస్‌కు ప్రజల్లో వస్తోన్న అనుకూల పవనాలకు జడుసుకున్న ఆ పార్టీలు కాంగ్రెస్‌ను బలహీనపరిచేందుకు కుట్రలు పన్నుతున్నాయి.. బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఒకటే అని అబద్ధపు ప్రచారాలు సాగిస్తోన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, మద్యం కేసులో కవితను ఎందుకు అరెస్టు చేయలేదో..? స్పష్టం చేయాలి.. మొదటి నుంచి బిఆర్ఎస్, బిజెపిలు కలిసి పనిచేస్తున్నాయి.. బండి చేపట్టిన పాదయాత్రకు పెట్టుబడి సమకూర్చింది స్వయానా కెసిఆరే.. ఆయన దర్శకత్వంలోనే బండి సంజయ్ చిలుక పలుకులు పలుకుతున్నారు..'' అంటూ మాజీ ఎంపి, ఎఐసిసి సభ్యులు పొన్నం ప్రభాకర్ బిఆర్ఎస్, బిజెపిల తీరును దుయ్యబట్టారు. బండి సంజయ్ చేపడుతోన్న పాదయాత్రల ఖర్చంతా మంత్రి గంగుల కమలాకర్ ద్వారా కెసిఆర్ భరిస్తున్నారని ఆరోపించారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పొన్నం మీడియాతో మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ నాయకులపై నిప్పులు చెరిగారు. హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను అణగదొక్కాలన్న నెపంతోనే ఎస్సెస్సీ పరీక్షల వ్యవహారంలో బండిని అరెస్టు చేయించి హైక్ తెప్పించారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్న బిజెపి నాయకులు మొదట డిపాజిట్లు దక్కించుకునేందుకు ప్రయత్నాలు సాగించాలని సవాల్ విసిరారు. 2018 తర్వాత వచ్చిన హుజూర్ నగర్, నాగార్జున సాగర్ ఎన్నికల్లో బిజెపికి కనీసం రెండు వేల ఓట్లు కూడా దాటలేదని, హుజురాబాద్‌లో గెలుపు బిజెపిది కాదని, ఈటెల రాజేందర్ ది మాత్రమేనని పొన్నం వ్యాఖ్యానించారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ గ్రాఫ్ పడిపోవడంతో బండి సంజయ్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. లిక్కర్ స్కామ్ కేసులో కవితను ఎందుకు అరెస్టు చేయలేదని తెలంగాణ సమాజం అడుగుతున్న ప్రశ్నకు బండి సంజయ్ సుత్తి నత్తి లేకుండా సమాధానం చెప్పాలని సవాలు విసిరారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రైతాంగ సమస్యలతో పాటు వేములవాడ దేవాలయ అభివద్ధికి సంవత్సరానికి 100 కోట్లు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి హామీ గురించి బండి సంజయ్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. బిజెపిలో జోకర్ పాత్ర పోషిస్తున్న బండి సంజయ్, కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం ద్వారా తన ఉనికిని కాపాడుకోవాలనుకుంటున్నారన్నారు. స్థానిక శాసనసభ్యుడు, మంత్రి గంగుల కమలాకర్ తో బండి సంజయ్ సంబంధాలపై, ఒకరిపై ఒకరు పోటీ చేయకూడదని అవగాహనతో ముందుకు పోతున్న విషయం గురించి జిల్లా మొత్తం కోడైకూస్తుందని పొన్నం ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే జిల్లాలో అభివద్ధి పనుల పేరుతో జరుగుతున్న అవినీతిపై ఒకరినొకరు ప్రశ్నించుకోకపోవడం వాస్తవం కాదా? అని పొన్నం ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించకపోవడంలోనే బిఆర్ఎస్‌కు బిజెపి తోకపార్టీ అన్నది స్పష్టమౌతోందని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్, బిజెపి నాయకులు ఎన్ని కుట్రలు పన్నినా, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనే ప్రజలు ఆశీర్వదిస్తారని, రాబోయే ఎన్నికల్లో ప్రజల మద్దతుతో తమ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించి, ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ప్రచారం గురించి నగరంలో ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేస్తామని అడిగితే యాక్సిడెంట్లు జరుగుతాయని సమాధానం చెప్పిన అధికారులు ఇప్పుడు చౌరస్తాలలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ ల గురించి ఏమి సమాధానం చెబుతారని పొన్నం ప్రశ్నించారు. కరీంనగర్‌లో ఐలాండ్ ల సుందరీకరణ పనుల పేరుతో లక్షల కోట్ల రూపాయల అవినీతి జరుగుతోందని, ఎగిరిపోయిన జాతీయ జెండా పెట్టిన ప్రతిసారి 80 లక్షల రూపాయల ఖర్చు చేస్తూ, మంత్రి, ఎంపీలిద్దరు కలిసి ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు.

### అభివృద్ధిపై చర్చకు రండి :

తాను పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిపై తర్వాత పార్లమెంటు సభ్యులుగా వినోద్ కుమార్, బండి సంజయ్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని బిజెపి, బిఆర్ఎస్ నాయకులకు పొన్నం ప్రభాకర్ సవాలు విసిరారు. ఈ చర్చకు జడ్జిలుగా జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు, జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులను కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా ఏ పార్లమెంటు సభ్యుడు ఏమేరకు అభివృద్ధి చేశాడో ప్రజలకు తెలియజేయడానికి ఈ బహిరంగ చర్చకు హాజరుకావాలని ఆయన ఆహ్వానించారు. అనంతరం రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో పొన్నం ప్రభాకర్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, ఎండి.తాజ్, పులి ఆంజనేయులు గౌడ్, పడాల రాహుల్ గౌడ్, శ్రావణ్ నాయక్, చర్ల పద్మ, బోనాల శ్రీనివాస్, గడ్డం విలాస్ రెడ్డి, ములకల కవిత, హనీఫ్, జ్యోతి, కవిత, శారద, దినకర్, మాలోతు మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 'ఇన్నోవేషన్ ఛాలెంజ్' జిల్లా విద్యార్థులు



కొమురంభీమ్ ఆసిఫాబాద్, జూన్ 19 ( మనం న్యూస్): విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ తుది దశ పోటీలకు ఎంపికైన విద్యార్థుల ఆలోచనల వివరాలను ప్రభుత్వం ప్రకటించింది. కొమరం భీం ఆసిఫాబాద్ కు చెందిన ఇన్ఫాంట్ జీసస్ పాఠశాల కౌటాలకు చెందిన విద్యార్థులు హర్షిని, తన్వి శ్రీ, సాయి శరణ్య, శ్రీవిద్యలు గ్రూపుగా చేసిన 'నేచురల్ హోం మేడ్ మస్కిటో కాయిల్స్ ప్రాజెక్ట్ ఈ పోటీలకు ఎంపికైంది. ఈ ప్రాజెక్టుకు గైడ్ టీచరుగా ఝాన్సీ వ్యవహరిస్తున్నారు. వీరికి ఈనెల 19 నుండి 21వ తేదీ వరకు తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్, కోఆపరేటివ్ ట్రైనింగ్, ఇన్స్టిట్యూట్ రాజేంద్రనగర్, హైదరాబాదులో క్యాంప్ నిర్వహించ నున్నారు. 21వ తేదీన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చరల్ యూనివర్సిటీ రాజేంద్రనగర్ హైదరాబాదులోని ఆడిటోరియంలో గ్రాండ్ ఫినాలే కార్యక్రమం నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ వారు స్వీకరించిన 13వేల ఆలోచనలలో 70 ఆలోచనలను ఎన్నిక చేసింది. బూట్ క్యాంప్‌లో పాల్గొంటున్న ఈ విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా సైన్స్ అధికారి కటుకము మధూకర్, పాఠశాల నిర్వాహకులు అభినందించారు.

## జిల్లా రిజిస్ట్రార్‌ను కలిసిన టిఎన్జీవోల సంఘ నాయకులు



కరీంనగర్, జూన్ 19 (మనం న్యూస్): టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘం నాయకులు జిల్లా రిజిస్ట్రార్ జేరిపోతుల ప్రసూనను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రాగి శ్రీనివాస్, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి ,రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ ,భరద్వాజ్, జిల్లా నాయకులు రాజేశ్వరరావు ,రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ అధ్యక్షులు తమ్మాడి పీటర్ ,కార్యదర్శి కేతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ , సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



సిరిసిల్ల టౌన్, జూన్ 19 (మనం న్యూస్): ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు నాగుల సత్యనారాయణ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కామిని వనిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర్య దేవరాజు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు మడుగు శ్రీదేవి, జిల్లా కాంగ్రెస్ నాయకులు చొప్పదండి ప్రకాష్, పట్టణ కార్యదర్శి వెంగళ అశోక్, నాయకులు కాసర్ల రాజు, రెడ్డిమల్ల భాను, తడక వెంకన్న, మైనార్టీ సెల్ నాయకులు ఖాజా, ఫయాజుద్దీన్, రియాజుద్దీన్, పర్వీజ్, గంగులపేట ప్రశాంత్, వంగ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## హరిత హారం దేశానికే రోల్ మోడల్



హుజురాబాద్ రూరల్, జూన్ 19 (మనం న్యూస్): ఆకుపచ్చని తెలంగాణను ఆవిష్కరించడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ చేపట్టిన హరితహారం కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద మూడో ప్రయత్నమని, తెలంగాణ హరితహారం నేడు దేశానికి ఒక రోల్ మోడల్ గా నిలిచిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లలో రికార్డు స్థాయిలో 273 కోట్ల మొక్కలు నాటిన ఘనత సీఎం కేసీఆర్ కు తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. హరితహారం కార్యక్రమంతో రాష్ట్రంలో 7.7% పచ్చదనం పెరిగిందని గుర్తు చేశారు. నూతన పంచాయతీ రాజ్ మున్సిపల్ చట్టాలతో పచ్చదనం అభివృద్ధికి 10% గ్రీన్ బడ్జెట్ కేటాయించి మొక్కలు పెంచుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. ప్రతి గ్రామంలో ఒక నర్సరీ తో పాటు పల్లె ప్రకృతి వనాలు బృహత్ పల్లి ప్రకృతి వనాలు ఏర్పాటు, పట్టణాల్లో 179 చోట్ల అర్బన్ ఫారెస్ట్ పార్కులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హరితహారంతో ట్రీ సిటీ ఆఫ్ ది వరల్డ్ రెండుసార్లు గుర్తింపు పొందిన హైదరాబాదు నగరాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి పట్టణం హరిత పట్టణంగా మారాలని ప్రతి ఒక్కరు హరితహారం కార్యక్రమం భాగస్వాములై విరివిగా మొక్కలు నాటాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లక్ష 691 కిలోమీటర్ల మేర రహదారి వనాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో 12 వేల కిలోమీటర్లు బహుళ రహదారి వరాలు పెట్టిన ఘనత తెలంగాణ రాష్ట్రానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ పురపాలక సంఘం చైర్ పర్సన్ గాందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కమిషనర్ సల్వాది సమ్మయ్య, కౌన్సిలర్లు రమాదేవి, ఎం.సుశీల, లావణ్య, టి.శ్రీనివాస్, టి.రాజేంద్రప్రసాద్, ఎం.కుమార్ యాదవ్, వి.యాదగిరి నాయక్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, నాయకులు సురేందర్ రెడ్డి, టి.శివ, బిక్షపతి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, మున్సిపల్ ఏఈ సాంబరాజు, హెల్త్ అసిస్టెంట్ కిషన్ రావు, సానిటరీ జవాన్లు, సిఎల్ఆర్పిలు, ఆర్పీలు, విద్యార్థులు పాల్గొన్నారు.


## బాలుడి మృతి పాపం..

### బిఆర్ఎస్ నాయకులు,

### కళ్లు మూసుకున్న అధికారులదే..

### మట్టి స్కాంపై చర్యలెందుకు చేపట్టడం లేదు..?

### నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి



కరీంనగర్, జూన్ 19 (మనం న్యూస్): విచ్చలవిడిగా మట్టి తీసి వదిలేసిన గుంతల కారణంగానే ఉరుసు అరవింద్ అనే బాలుడు నీటిలో పడి మృత్యువాత పడ్డాడని, అతని మృతినిక బిఆర్ఎస్ నాయకులు, కళ్లు మూసుకున్నట్లుగా వ్యవహిస్తోన్న అధికారులదే అని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. మానేరు డ్యాం సమీపంలో నీటి గుంతలో పడి మరణించిన బాలుని కుటుంబాన్ని సోమవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా నరేం దర్ రెడ్డి మాట్లాడుతూ మానేర్ డ్యాంలో మట్టిని గత రెండు మూడు నెలలుగా ప్రభుత్వ అవసరాల కోసమని విచ్చలవిడిగా అధికార పార్టీ నాయకుల అండదండలతో ప్రొక్లెన్లు, టిప్పర్లు పెట్టి పెద్ద పెద్ద గుంతలు తవ్వుతూ మట్టి స్కాంకు పాల్పడు తున్నారని ఆరోపించారు. డ్యాంలో మట్టితీసే జెసిబి దగ్గర పని చేసే మైనర్ బాలుడు అరవింద్ గుంతలో దిగబడి చనిపోయినట్లు తెలిపారు. బాలుడు చనిపోయి ఇరవై నాలుగు గంటలు గడుస్తున్నా మీడియాకు తెలుపకుండా లోలోపలనే ముగించేయాలని చూస్తున్నార న్నారు. బాలుడి మరణానికి సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని, తల్లి దండ్రులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మట్టి మాఫియాతో అధికారులు చేతులు కలపడం వల్ల మూడు పూవులు ఆరుకాయలుగా విచ్చలవిడిగా మట్టి అమ్ముకుంటున్నారన్నారు.

# పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో హరితోత్సవం

## కమీషనరేట్‌లో మొక్కలు నాటిన పోలీస్ కమీషనర్

కరీంనగర్ క్రైం,జూన్19( మనం న్యూస్):హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడుకరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు వివిధ విభాగాల చెందిన అధికారులతో కలిసి మొక్కలను నాటారు.శాస్త్రీయ పద్ధతిలో మొక్కలు నాటిన తర్వాత నీళ్లు పోశారు. హరితోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని కమీషనరేట్ వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల కార్యాలయాల ఆవరణలో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నాటిన మొక్కల పరిరక్షణకు పగడ్బందీ చర్యలు తీసుకోవాలని చెప్పారు. కమీషనరేట్ వ్యాప్తంగా విడతల వారీగా మొక్కలను నాటే కార్యక్రమాన్ని కొనసాగించనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిపి ఎస్ శ్రీనివాస్, అడిషనల్ డిసిపి (సిఏఆర్) ఎం.భీంరావు, ఏసిపి లు సి ప్రతాప్, పి కాశయ్య, ఎస్బిఐ జి వెంకటేశ్వర్లు, సృజన్ రెడ్డి ,ఆర్ఐలు శేఖర్ బాబు, సురేష్,



మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హరిత దినోత్సవం



కొత్తపల్లి, జూన్ 19 (మనం న్యూస్)ః రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరిత దినోత్సవ కార్యక్రమాన్ని కొత్తపల్లి మున్సిపాలిటీ పట్టణంలోని మెగా ప్లాంటేషన్ వద్ద మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందు లో భాగంగా చైర్మన్, మున్సిపల్ కమిషనర్ , కౌన్సిలర్లు స్కూల్ పిల్లలతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల పిల్లలను పట్టణ నర్సరీ వద్దకు తీసుకుని వెళ్లి పరిసరాలను సందర్శించి నర్సరీలో పెరిగిన మొక్కలు పిల్లలకు అందించి మొక్కలు పెంచడం ద్వారా కలిగే లాభాలను చైర్మన్ రుద్రరాజు విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కట్ల వేణు మాధవ్, కౌన్సిలర్లు మానుపాటి వేణుగోపాల్ గండు రాంబాబు, చింతల సత్యనారాయణ రెడ్డి, కోఆప్షన్ మెంబర్లు ఎండి ఫక్రుద్దీన్, నాయకులు గున్నాల రమేష్, ఎస్.కె మునావర్ ఖాన్, ఎస్ కె బాబా, కట్ల సుధాకర్, మెప్మా అధికారి మల్లీశ్వరి, సంధ్యారాణి ,ఆర్పీలు మంజుల, లత, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రమేష్ మున్సిపల్ సిబ్బంది, ప్యారడైజ్ స్కూల్ విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మున్నూరుకాపు కులస్తుల సమస్యలు పరిష్కరించాలని

### తహసీల్దార్‌కు వినతిపత్రం



చిగురుమామిడి, జూన్ 19 (మనం న్యూస్)ః తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కంది శంకర్, ప్రధాన కార్యదర్శి కానవేని శివకుమార్, వివిధ గ్రామాల అధ్యక్షులు బుదార్థి మహేందర్,కయ్యం వీరయ్య,గంద్రాతి భీమయ్య,ఆది శ్రీకాంత్ ,గంధం నారాయణ,జవాజి రాములు,కానవేని మచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



హుజురాబాద్ రూరల్, జూన్ 19 (మనం న్యూస్)ః ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి సొల్లు బాబు, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పుష్పలత, మైనార్టీ టౌన్ అధ్యక్షులు అప్సర్, సీనియర్ నాయకులు తునికి రవి, సంపత్, కుర్ర శ్రీనివాస్, రవీందర్, రాజమౌళి, నర్సింగ్, రియాజ్, అరవింద్, మహిళా నాయకులు సునీత, మల్లీశ్వరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీజన్మదిన వేడుకలు



కరీంనగర్,జూన్19 (మనం న్యూస్): నగరంలోని 46వ డివిజన్ చౌరస్తాలో కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ మరియు కలిమ్ ఆధ్వర్యంలో యువ నాయకులు రాహుల్ గాంధీ53వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ముఖ్య అతిధులుగా కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్,మరియు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ తాజ్ ,మరియు ఎస్ఏ మోసిన్ పాల్గొన్నారు.అంజన్ కుమార్ మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లయిఖ్ ఖాద్రి, మహ్మద్ అమీర్ గంగుల దిలీప్, నేహాల అహ్మద్, నవజ్ షా మొహమ్మద్, రొల్ల సతీష్, సాదిక్, అక్బర్, అబౌట్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన సిఐ కిషోర్



ఇల్లందకుంట, జూన్ 19 (మనం న్యూస్)ః జమ్మికుంట రూరల్ సిఐగా కోరే కిషోర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీణవంక, ఇల్లందకుంట మండలాల పరిధిలోని ప్రజలు వారి సమస్యలను నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. మహిళల పట్ల అసభ్యకరంగా వ్యవహరించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేసే వారిని చట్టరీత్యా శిక్షించడం జరుగుతుందన్నారు. సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## విద్యార్థులందరికీ సమాన స్కాలర్ షిప్‌లు అందించాలి

### బిసి సంక్షేమ సంఘం



కరీంనగర్, జూన్ 19 (మనం న్యూస్)ః ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ కళాశాలలకు వెళ్ళే విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగానే ఇంటినుండి కళాశాలలకు వచ్చే విద్యార్థులకు సమాన స్కాలర్ షిప్‌లు వర్తింప చేయాలని కోరుతూ బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బూర వెంకటేష్ గౌడ్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను వివరిస్తూ ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు ఉచిత వసతి కల్పిస్తూ వారికి భోజన ఖర్చుల నిమిత్తం ప్రతి నెల ఒక్కొక్క విద్యార్థికి ప్రభుత్వం 1500 రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. కానీ గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు మాత్రం 500 రూపాయలు మాత్రమే ఖర్చు చేస్తుందని తెలిపారు. గ్రామాల్లో వ్యవసాయం, కూలి పనికి వెళ్ళే వారి పిల్లలు ఉదయం సరియైన తిండి తినక కళాశాలలకు వస్తారని వీరికి ప్రభుత్వం ఇచ్చే 500 రూపాయలు బస్ పాస్ కు మాత్రమే సరిపోతాయని తెలిపారు. మధ్యాహ్నం భోజనం కు డబ్బులు లేక విద్యార్థులు సగం పూట మాత్రమే తరగతులు విని ఇంటికి వెళతారని దీనివల్ల విద్యార్థులు చదువులో వెనుక బడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు నెలకు రెండు వేల రూపాయలు స్కాలర్ షిప్ చెల్లించాలని ప్రిన్సిపాల్ సెక్రెటరీని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రికి వివరించి విద్యార్థులకు న్యాయం చేస్తానని హామినిచ్చారు.

## ఘనంగా ప్రారంభమైన శాఖాంబరీ ఉత్సవాలు



కరీంనగర్ ,జూన్ 19(మనం న్యూస్): కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆషాడమాసం శాఖాంబరీ ఉత్సవాలు ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శాఖాంబరీ ఉత్సవాలలో భాగంగా శ్రీదుర్గాభవానీ అమ్మవారిని పుదీనా మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, విశేష హారతులిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## లక్ష రూపాయల ఆర్థిక సహాయ పథకంలో చేర్చాలని పద్మశాలీల ధర్నా




కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 19 (మనం న్యూస్)ః రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన లక్ష రూపాయల ఆర్థిక సహాయ పథకంలో తమను చేర్చాలని కోరుతూ తెలంగాణ చేనేత ఐక్యవేదిక సంఘం, పద్మశాలీ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట పద్మశాలీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ బిసి కులవృత్తుల వారికి ఆర్థిక సహాయాన్ని అందిస్తోన్న రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలీలను విస్మరించడం అన్యాయమన్నారు. బిసి వర్గానికి చెందిన తమపట్ల బిఆర్ఎస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి లక్ష రూపాయల ఆర్థిక సహాయ పథకంలో రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలీలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు రాపోలు వీరమోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిపల్లి సదానందం, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మంచికట్ల కొటేశ్వర్, ఐక్య వేదిక జగిత్యాల జిల్లా అధ్యక్షులు సురేశ్, ప్రధాన కార్యదర్శి అడిచెర్ల రాజు, ఐక్య వేదిక ప్రచార కార్యదర్శి జెడల చిరంజీవి, ఐక్య వేదిక గౌరవ సలహాదారులు చిలువేరు శంకర్, మరియు చిందం శ్రీకాంత్, ఎలిగేటి శ్రీనివాస్, చిందం అనిల్, రాపోలు వెంకటేశ్వర్లు, చిలువెరు బిక్షం, బాలరాజు, చిందం సునీత, అనుమల కళావతి, రాణి, జయ గౌరి, సునీత, నీరజ, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం కరీంనగర్ జిల్లా సమన్వయ కర్త అడిచెర్ల శ్రీనివాస్, పట్టణ ప్రచార కార్యదర్శి పోరండ్ల రమేష్, నాయకులు బొల్లి రవి, చిలుకమారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ మృతి



కొమురంభీమ్ ఆసిఫాబాద్, జూన్ 19 (మనం న్యూస్)ః కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిలాలో ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న, 1996 బ్యాచ్ కి చెందిన బి.వినోద్ కుమార్ (52) సోమవారం గుండె పోటుతో మృతి చెందారు. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయనకు ఆదివారం రాత్రి గుండెపోటు రాగా, ఆసుపత్రికి తీసుకువెళుతున్న సమయంలో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. తక్షణ సహాయం కింద కుటుంబ సభ్యులకు అంతక్రియల నిమిత్తం 20వేల రూపాయలను అందించారు.



## పర్లపల్లి సర్పంచ్‌ను అభినందించిన కలెక్టర్

తిమ్మాపూర్, జూన్19 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామ పంచాయితీకి అభివృద్ధిలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తున్నందుకు పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐ.ఎస్.ఓ-9001 సర్టిఫికెట్ తో పాటు ఇటీవల పచ్చదనం, పరిశుభ్రత , సాలీడ్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్ మెంట్ విభాగాల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయితీగా అవార్డును సాధించింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాదాడి భారతి, గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులు సోమవారం కలెక్టర్ కర్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కర్ణన్, పోలిస్ కమీషనర్ సుబ్బారాయుడులు సర్పంచ్, గ్రామ పంచాయితీ పాలక వర్గాన్ని అభినందించారు. అనంతరం కలెక్టర్ మట్లాడుతూ జిల్లాలో ఐ.ఎస్.ఓ-9001 సర్టిఫికెట్ సాధించిన తొలి గ్రామంగా పర్లపల్లి నిలిచిందని, రాష్ట్ర, జాతీయ స్థాయి లో పలు అవార్డులు గెలుచుకోవడం చాల సంతోషంగా ఉందని, భవిష్యత్ లో మరిన్ని అవార్డు లు గెలుచుకొని జిల్లాకు మరింత పేరు తేవాలని ఆ కాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్ పి కార్యదర్శి మాదాడి రమేష్ రెడ్డి, ఎంపీపీ కేతిరెడ్డి వనిత- దేవేందర్ రెడ్డి, ఎంపీటీసీ సంపత్ రెడ్డి, ఉప- సర్పంచ్ సుద్దాల రాజేష్, వార్డు సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘ అడ్‌హక్ కమిటీ ఎన్నిక



సిరిసిల్ల టౌన్, జూన్ 19 (మనం న్యూస్)ః రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పట్టణ మున్నూరు కాపు సంఘం అడహక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణం లోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన సమావేశంలో మున్నూరు కాపు సంఘం నేతలు పాల్గొని మున్నూరు కాపుల అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా అడహక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో గౌరవ అధ్యక్షులుగా గడ్డం నరసయ్య, కన్వీనర్ గా అగ్గి రాములు, కో- కన్వీనర్లుగా నీలి శంకర్, కల్లూరి రాజు, ఆకుల కృష్ణ, బైరి ప్రభాకర్, కల్లూరి మధు, భీమవరం శ్రీనివాస్, దుమాల రవి, కమిటీ సభ్యులుగా ఆకుల సత్యనారాయణ, నంది శంకర్, కుల్ల సత్తయ్య, ఎరుకల సూర్య ప్రకాష్, కొడిమ్యాల వేణు, బత్తుల రమేష్, బండారి శ్యామ్, ఎర్రం వెంకట్రాజం, గోక లక్ష్మీరాజం, ఇప్పపూల రాజు, ఆయిలి శ్రీనివాస్, ధూమాల దశరథం, కాసెట్టి పరశురాములు, పోతుల శ్రీనివాస్, కూస లక్ష్మీనారాయణ, చొక్కి శ్రీనివాస్, పల్లికొండ నర్సయ్య, లింగంపల్లి సతీష్, గోక దేవయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## కేబుల్ బ్రిడ్జి ప్రారంభోత్సవ వేడుకకు తరలిరావాలి

### ఎసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్



హుజురాబాద్ రూరల్, జూన్ 19 (మనం న్యూస్)ః ఈనెల 21న కరీంనగర్ పట్టణంలో పురపాలక ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా జరుగ నున్న కేబుల్ బ్రిడ్జి ప్రారంభోత్సవ వేడుకలకు హుజురాబాద్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలిరావాలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ కోరారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పట్టణం నుండి వరంగల్ వెళ్లే ప్రధాన రహదారిలో ప్రయాణికుల ట్రాఫిక్ ఇబ్బందులను, దూరాన్ని తగ్గించేందుకు సుమారు వెయ్యి కోట్లతో తీగల బ్రిడ్జిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కరీంనగర్ పట్టణాన్ని స్మార్ట్ సిటీ కింద అభివృద్ధి చేసి మెట్రోపాలిటన్ సిటీ లకు దీటుగా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ ప్రభుత్వంతో పాటు మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ దే అన్నారు. ఈ సమావేశంలో హుజురాబాద్ పురపాలక సంఘం చైర్పర్సన్ గందే రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, జెడ్పిటిసి బడిదం బక్క రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, హనుమాన్ దేవస్థానం కమిటీ చైర్మన్ బాపూరావు, కౌన్సిలర్లు కల్లేపల్లి రమాదేవి, మారపల్లి సుశీల, కేసిరెడ్డి లావణ్య, గనిశెట్టి ఉమామహేశ్వర్, తోట రాజేంద్రప్రసాద్, తాళ్లపల్లి శ్రీనివాస్, మొక్కపల్లి కుమార్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇరుమల్ల సురేందర్ రెడ్డి, ఇమ్రాన్, కొండ్ర నరేష్, తోగరు బిక్షపతి, శివ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌ల హరితోత్సవం

### మొక్కలు నాటిన ఎస్సై రాజేష్



ఇల్లంతకుంట, జూన్ 19 ( మనం న్యూస్ )ః రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ హరితోత్సవం కార్యక్రమాన్ని సోమవారం పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో ఎస్సై రాజేష్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని

# జగ్గాసాగర్ రైతులు, గ్రామస్తుల రాస్తారోకో



మెట్ పల్లి, జూన్ 19 (మనం న్యూస్)ః వరద కాలువ నుంచి అక్రమంగా ఇసుక తరిలిస్తున్న వారిపై చర్యలు చేపడుతూ అక్రమ ఇసుక రవాణాను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని జగ్గాసాగర్ గ్రామస్థులు, రైతులు సోమవారం పట్టణంలోని పాత బస్టాండ్ శాస్త్రీ విగ్రహం వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు గంటల పాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సిఐ లక్ష్మీనారాయణ పోలీస్ సిబ్బంది తో వెళ్లి రైతులకు నచ్చజెప్పడంతో ధర్నా విరమించారు. అనంతరం గ్రామస్తులు, రైతులు పాత బస్టాండ్ నుండి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం అందజేశారు. అనంతరం గ్రామ రైతులు మాట్లాడుతూ గత 18 సంవత్సరాల కిందట వరద కాలువ నిర్మాణం కోసం రైతులు భూములు అందించారన్నారు. ప్రస్తుతం వరద కాలువకు వాడుకగా ఉన్న భూమి జగ్గసాగర్ గ్రామానికి చెందుతుందని, కానీ పక్క గ్రామమైన రామలచ్చక్కపేట గ్రామస్తులు అక్రమంగా చదును చేసుకుంటూ వస్తున్నారని తెలిపారు. అవి ఒకప్పుడు తమ పట్టా భూములని, సమాజ ఉపయోగం కోసం ఇచ్చామని కాబట్టి వరదకాలువకు వాడుకగా కట్టపై ఉన్న భూములు తమకే చెందాలని కోరారు. రామలచ్చక్కపేట గ్రామస్తులు ఆక్రమ కట్టడాలను నిర్మిస్తున్నారని, జగ్గసాగర్ గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. వరద కాలువ 40వ కి.మీ దగ్గర జగ్గాసాగర్ చెరువు నిండడానికి చెర్లవాగు ఉందని, అట్టి చెర్లవాగు నీరు జగ్గాసాగర్ గ్రామ చెరువులోకి నీరు రావడానికి వరదకాలువ పైన నీటి వంతెన నిర్మాణం చేశారన్నారు. జగ్గాసాగర్ గ్రామాన్ని దృష్టిలో ఉంచుకొని సైఫాన్ నిర్మాణం చెయ్యాల్సి ఉండగా అధికారుల నిర్లక్ష్యంగా ముందు చూపు లేకుండా నీటి వంతెన నిర్మాణం చేశారని తెలిపారు. నీటి సామర్థ్యానికి తగినట్లుగా నిర్మాణం చేపట్టకపోవడంతో కట్టతెగిపోయి సంవత్సరం గడిచిందన్నారు. దీనివల్ల గత సంత్సరం 20ఎకరాలు, ఈ సంవత్సరం 50 ఎకరాలు భూమి కోతకు గురైందని రాసున్న ఈ వర్షాకాలంలో 100 ఎకరాలు కోతకు గురయ్యే ప్రమాదముందని వాపోయారు. తద్వారా జగ్గాసాగర్ గ్రామానికి తాగు-సాగు నీరు అందక గ్రామం అల్లాడిపోయే ప్రమాదముందని తెలిపారు. ఈ రెండు సమస్యలకు శాశ్వత పరిష్కారంగా వరదకాలువకు సైఫాన్ నిర్మాణము చేసి, ఎస్సారెస్పీకి పోగా మిగిలిన భూమిని జగ్గాసాగర్ గ్రామానికి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

చిగురుమామిడి, జూన్ 19 (మనం న్యూస్): ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను చిగురుమామిడి మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టు మల్ల రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు అవిశ్రాంతంగా రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర భారత ప్రజలకు భరోసాగా నిలిచిందన్నారు. ఈ యాత్రతో ప్రజావ్యతిరేక బీజేపీ, బీఆర్ఎస్ పాలకుల్లో వణుకుమొదలైందన్నారు. నేడు ప్రజలు రాహుల్ గాంధీవైపు చూస్తున్నారని, ఆయ నాయకత్వంలోనే ఈ దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందన్న నమ్మకంతో ఉన్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాహుల్గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ తొమ్మిదేళ్ల పాలనలో ప్రధాని మోడీ, కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య అంతరాలు సృష్టించి, ప్రజాస్వామ్య వ్యవస్థను ధ్వంసం చేశారని కంది తిరుపతి రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో స్థాపించిన అనేక ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో రైతులు, కార్మికులు, ఉద్యోగులు, సామాన్య ప్రజలందరూ విసిగిపోయారని, వచ్చే ఎన్నికల్లో బిజెపికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగుల జీవితాలకు బంగారు భవిష్యత్తు ఇచ్చేందుకు, అనేక ఏళ్లుగా దోపిడీకి గురైన తెలంగాణ ప్రజల కష్టాలను తీర్చేందుకు సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని అన్నారు. కానీ నేడు తెలంగాణ నియంత కేసీఆర్ పాలనలో ధ్వంసం అవుతోందని, ఇక్కడి ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలన సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మిగులు బడ్జెట్తో ఉన్న తెలంగాణను కల్వకుంట్ల కుటుంబం దోచుకుని, అప్పులకుప్పగా మార్చివేసిందని అన్నారు.రానున్న ఎన్నికల్లో బిజెపి,



బీఆర్ఎస్ ,ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కర్ణాటక తరహా తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని,ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా కాంగ్రెస్ పార్టీ గెలుపును ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షులు వంగ కనకయ్య, నాయకులు ఠాగూర్ నరేంద్ర సింగ్, శ్రీనివాస్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, గాదెపాక సునీల్, పీచు మల్లారెడ్డి, మాచ మల్లయ్య, తిరుమలరెడ్డి, కాంతాల మహిపాల్ రెడ్డి, బండ సంపత్, రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, సంజీవ్, జిల్లెల్ల రమేష్, నరసింహారెడ్డి, భగవాన్ ప్రసాద్, చిగురుమామిడి మండల మీడియా సెల్లు అధ్యక్షులు గోవిందు, యువజన కాంగ్రెస్ నాయకులు గట్టు ప్రశాంత్, బాలకృష్ణ, ఆచారి, గంద రాజయ్య, సంపత్, కుమార్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో ఘనంగా హరితోత్సవం



హుజురాబాద్ రూరల్, జూన్ 19 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పురపాలక చైర్ పర్సన్ గందె రాధిక ఆధ్వర్యంలో సోమవారం హరితోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణములోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బండ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిల్ సభ్యులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, మునిసిపల్ ఇంజనీర్ జి. సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



రామడుగు, జూన్ 19 (మనం న్యూస్): ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం రామడుగు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముంజల రాములు గౌడ్, కంకణాల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు నాగి శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి బాపిరాజు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఆసిఫ్, మాజీ మండల అధ్యక్షుడు, పంజాల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల ఉపాధ్యక్షుడు దేవకిషన్, సీనియర్ నాయకుడు రాజేష్ ఖన్నా, యూనిస్, ఎల్లయ్య, సముద్రాల సత్యం, నీలం చిన్న లక్ష్మీనారాయణ, రామడుగు గ్రామ శాఖ అధ్యక్షుడు కర్ణ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



తిమ్మాపూర్, జూన్ 19 (మనం న్యూస్): మున్నూరు కాపులు కోరుతున్న న్యాయమైన కోరికలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించి అమలు చేయడంతో పాటు ప్రత్యేక మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ కోరుతూ మండల మున్నూరు కాపు సంఘం నాయకులు సోమవారం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు మెంగని రమేష్, నుస్తులాపూర్ అధ్యక్షులు బండమీది శ్రీనివాస్, అలుగునూర్ అధ్యక్షులు చిందం మల్లేశం, మొగిలి పాలెం అధ్యక్షులు ఆకుల శ్రీధర్, మహాత్మా నగర్ అధ్యక్షులు శెట్టి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి పోలవేణి గట్టుబాబు, మున్నూరు కాపు సంఘ నాయకులు చల్ల మహేందర్, చిందం మల్లేశం, చిందం మహేష్, పురంశెట్టి ఆనోహర్, ఉపాధ్యక్షులు చల్ల జితేందర్, కార్యదర్శి చిందం మల్లేశం,చిందం చంద్రయ్య, చిందం మల్లేశం, ఇర్పాటు రాజయ్యలతో పాటు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 ఏపీఏలో హరితోత్సవం



రామగిరి,జూన్ 19 మనం న్యూస్ : ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని,అలాగే వాటి సంరక్షణ కూడా చూసుకోవాలని ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం సింగరేణి వ్యాప్తంగా హరితోత్సవము కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.ఇట్టి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆర్జీ-3,ఏపిఏ ఏరియాలో సోమవారము అన్ని గనులు,డిపార్ట్మెంట్లలో మొక్కలు నాటారు. జీఎం కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో ఆర్జీ-3 జిఎం ఎన్.సుధాకర్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలను నాటి,కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిఎం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో పచ్చదనం పెరిగినదని,రోడ్లకు ఇరువైపులా మొక్కలు ఎక్కువ శాతం కనబడుతున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి,సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ల దిశా నిర్దేశంలో సింగరేణి సంస్థ ఇలాంటి మొక్కలను నాటే కార్యక్రమాన్ని,హరిత హారం మొదలగు కార్యక్రమాలను చేపడుతుందని,ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటి సంరక్షణ కూడా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ శంకరయ్య,అధికారుల సంఘం అధ్యక్షులు ఎం.నరేందర్,ఎఎస్ఓ టు జిఎం జి.రఘువతి,ఏరియా ఇంజనీర్లు పి.ఎలీషా,సీతారామం,ఫైనాన్స్ ఏజీ ఎంపి,శ్రీనివాసులు, ఏరియా సర్వే అధికారి జైనుల్లా బద్దీన్,పర్సనల్ డీజీఎం విలాస్ శ్రీనివాస్ పొద్దార్,సివిల్ డీజీఎం పద్మరాజు,సీనియర్ ఎస్టేట్ అధికారి కె.ఐలయ్య, ఐటీ డిప్యూటీ మేనేజర్ ఆర్.రాజేశ్వరి లతో పాటు వివిధ విభాగాల అధిపతులు,అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



ఇల్లందకుంట, జూన్ 19 (మనం న్యూస్): ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కొత్తపల్లి స్పందన అనాథ ఆశ్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పండ్లు, స్వీట్లు, కోడిగుడ్లు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కనుమల్ల రామకృష్ణ, సంపత్, వంగ రామకృష్ణల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారామచంద్రస్వామి సర్కిల్ ప్రాంతంలో కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంగిలే రామారావు మాట్లాడుతూ భారతదేశాన్ని ఐక్యంగా ఉంచడానికి నిబద్ధతతో పనిచేస్తున్న కృషీవలుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్, కాంగ్రెస్ నాయకులు గుడి శ్రీధర్ రెడ్డి, కోడం శ్రీనివాస్, బొమ్మ శ్రీనివాస్, పెరుమండ్ల రవికుమార్, మేకల సురేష్, వంశీ, శ్రీను, వేణు, గుండ్ల వెంకట్, మారేపల్లి కుమారస్వామి, మీస రాజయ్య, గుండారపు సాయి, మురారి, చలపతి, ఆరెల్లి రమేష్, కనుమల రాజేందర్, ఎర్రం సతీష్ రెడ్డి, సలీం, గోడిశాల పరమేష్, రంజిత్ రెడ్డి, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, భోగం సాయి, పైడిపల్లి దేవేందర్, గుండ్ల వెంకన్న, ముద్దమల్ల రవి, రాకేష్, నవదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే నరేందర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

### మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ సభ్యుల డిమాండ్



మెట్ పల్లి జూన్19( మనం న్యూస్ ) వరంగల్ సీనియర్ జర్నలిస్ట్ ,ఆర్ టీవి స్టాఫ్ రిపోర్టర్ గుంటి విద్యాసాగర్ వరంగల్ తూర్పు డివిజన్ శాసనసభ్యుడు నన్నపనేని నరేందర్ ను ఇంటర్వ్యూ చేయడానికి వెళ్లగా దౌర్జన్యంగా రిపోర్టర్ విద్యాసాగర్ సెల్ ఫోన్ లాక్కొని దానిని ధ్వంసం చేసి దాదాపు గంట సేపు నిర్భందించి బెదిరింపులకు పాల్పడ్డ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వెంటనే బహిరంగ క్షమాపణ చేప్పాలని మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ,ఆగ సురేష్ భూరం సంజీవ్, మ్యాకల శివ లు డిమాండ్ చేశారు. ఒక సీనియర్ జర్నలిస్టు పట్ల ఎమ్మెల్యే వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్యెల్యే హోదా లో గుండాగిరికి పాల్పడుతున్న నరేందర్ పై చర్యలు చేపట్టాలని సీఎం కేసీఆర్ ను కోరుతున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మహ్మద్ అజీమ్,మాసుల ప్రవీణ్, గౌరవ అధ్యక్షులుదాసం కిషన్, కోశాధికారి అలలా రాజేష్, సంయుక్త కార్యదర్శులు జంగం విజయ్, తరి రాజశేఖర్,ఆర్గనైజింగ్ కార్యదర్శి ఓంకారి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ఎస్.కె సాజిద్, సోయల్ హుస్సేన్,ఎండి అజీముద్దీన్,మాధస్తూ రాజేష్, సభ్యులు జొరిగే శ్రీనివాస్, ఫిరోజ్ ఖాన్, దీకొండ మురళి, కలిం, మసూద్, మహేందర్,లు పాల్గొన్నారు.

## మున్నూరు కాపుల న్యాయమైన హక్కులను తీర్చాలి

### మండల అధ్యక్షుడు అప్పల రమేష్



ఇల్లందకుంట, జూన్19( మనం న్యూస్): మున్నూరు కాపుల న్యాయమైన హక్కులను తీర్చాలని కోరుతూ సోమవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు అప్పాల రమేష్ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ సురేఖకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అప్పాల రమేష్ మాట్లాడుతూ మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం దానికి 5 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లా కేంద్రాల్లో ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు విద్యార్థిని విద్యార్థుల హాస్టల్ నిర్మాణం కోసం ఒక ఎకరం స్థలానికి కేటాయించి రెండు కోట్ల రూపాయల నిధులివ్వాలన్నారు. కోకాపేటలో మున్నూరు కాపులకు ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల భూమిని ఐదు కోట్ల రూపాయలు నిధులు ఏమాత్రం సరిపోవటం లేదని జనాభా నిష్పత్తి ప్రకారం దానిని రెట్టింపు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు అప్పాల రమేష్ , సభ్యులు గోలి రఘుపతి, గోలి కృష్ణమూర్తి, చింతల కౌశిక్,తోట రాజు, రాజేందర్ , సాయి పవన్, రంజిత్, రవి, సమ్మయ్య, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణదాతకు సన్మానం



రామగిరి,జూన్ 19 మనం న్యూస్ : రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన మడేలయ గుడి నిర్మాణానికి ముందుకు వచ్చిన దాత సాయి ప్రగతి విద్యానికేతన్ కరస్పాండెంట్ ముత్తె చంద్రమౌలికి కిరజక సంఘం ఆధ్వర్యంలో రజక కులస్థులు శాలువతో ఘనంగా సన్మానించారు. గుడి నిర్మాణానికి ముందుకు వచ్చి సహకరించిన చంద్రమౌళికి కులస్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజకసంఘం నాయకులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకాన్ని

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి

### జడ్పీ చైర్ పర్సన్ కోవ లక్ష్మి



కొమురంభీమ్ ఆసిఫాబాద్, జూన్ 19 (మనం న్యూస్)ః మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరు భాధ్యతగా తీసుకోవాలని జడ్పీ చైర్ పర్సన్ కోవ లక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ అధ్యక్షతన నిర్వహించిన హరితోత్సవ కార్యక్రమానికి కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావ్, ఎస్పి సురేష్ కుమార్, అదనపు కలెక్టర్ చాహత్ బాజ్ పేయి, ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, రైతు బంధు జిల్లా అధ్యక్షులు జగ్గాగౌడ్ తో కలసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అటవీ విస్తీర్ణం పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. భవిష్యత్ తరాల కోసం అడవులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గతంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల అటవీ ప్రాంతం కనుమరుగయిందని ఇది గమనించిన సీఎం కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా హరితహారం పథకం ద్వారా మొక్కలు నాటి పచ్చదనాన్ని నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఇందులో భాగంగానే ప్రతి ఏటా ప్రజల భాగస్వామ్యంతో మొక్కలు నాటడం జరుగుతుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో దట్టమైన అడవులున్న జిల్లాగా పరిణామం చెంది కొమురంభీం ఆసిఫాబాద్ ప్రాంతం జీవవైవిద్యానికి ఆలవాలమైందని వివరించారు. అడవుల సంరక్షణ కోసం పాటుపడుతున్న అటవీశాఖ అధికారులను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. జిల్లా ఆటవి శాఖ అధికారులు మాట్లాడుతూ తమ ఆధ్వర్యంలో 3696.70 హెక్టార్లలో ప్లాంటేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, అటవీ ప్రాంతం మధ్యలో 796 హెక్టార్ల విస్తీర్ణంలో ప్లాంటేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అటవీ ప్రాంతంలో నివసించే కోతులు, అడవి జంతువుల పునరావాస కోసం 422 హెక్టార్లలో పండ్ల జాతి మొక్కలను, మంకీ ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వాటితో పాటు అటవీ ప్రాంతంలో ఔషధ మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా, వాగుల వెంబడి పూల మొక్కలు, వెదురు మొక్కలను నాటినట్లు తెలిపారు. జిల్లాలో 243 వేల పైచిలుకు హెక్టార్లలో జిల్లా అడవులు విస్తరించి ఉన్నట్లు తెలిపారు. చెక్ డ్యాములు, పులుల సంరక్షణ, అటవీ సంరక్షణ చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. దీంతోపాటు ప్రజలకు ఆహ్లాదం కలిగించేందుకు అర్బన్ పార్కులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతకుముందు తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో మొక్కల యొక్క విశిష్టత గురించి పాటల ద్వారా అవగాహన కల్పించారు. వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జిల్లాలో అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కి సంబంధించిన లఘు చిత్రాన్ని ఆవిష్కరించారు. స్టాల్స్ ద్వారా జిల్లాలు ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అనంతరం అటవీ శాఖ కార్యాలయం నుండి సుభాష్ చంద్రబోస్, కొమురం భీం చౌక్ ల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు అరిగెల నాగేశ్వరరావు, ఎంపిపి మల్లికార్జున్, ఏఎంసీ చైర్మన్ మల్లేష్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్అహమద్, ఎఫ్డివో విజయ్ కుమార్, ఎఫ్ ఆర్వోలు అప్పలకొండ, దయాకర్, శ్రీనివాస్, మజారుద్దీన్, జ్ఞానేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం



తిమ్మాపూర్, జూన్ 19 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాత్మానగర్ రెడ్డి సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షుడిగా ఎడ్ల అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కంది శ్రీనివాసరెడ్డి, కోశాధికారిగా కేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులుగా బొబ్బల రమణారెడ్డి, గవ్వ రాజేందర్ రెడ్డి, కంకణాల శ్రీనివాస్ రెడ్డి, కేతిరెడ్డి అరవింద్ రెడ్డి, గవ్వ మణికంఠ రెడ్డి, ఇనుకొండ అశోక్ రెడ్డి లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఎడ్ల అంజిరెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధితోపాటు సభ్యులు, కులస్తులకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్య క్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు, కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

### అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని పేర్కొంటూ

## పాఠశాల ఎదుట ఎబివిపి ధర్నా



కరీంనగర్, జూన్ 19 (మనం న్యూస్)ః స్థానిక ప్రగతి నగర్‌లోని వివేకానంద పాఠశాలలో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలతో పుస్తకాలు విక్రయిస్తున్నారని పేర్కొంటూ ఎబివిపి ఆధ్వర్యంలో సోమవారం పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహిస్తోన్న ప్రజావాణి కార్యక్రమానికి వెళ్లిన ఎబివిపి నాయకులు, కార్యకర్తలు పాఠశాలపై చర్యలు చేపట్టాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎబివిపి స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ రాకేష్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై వారం రోజులు గడుస్తున్నా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోలేదన్నారు. పాఠశాలలో పుస్తకాలు అమ్ముతూ వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. స్థానికంగా ఉన్న డీఈఓకు అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వదిలి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నగర కార్యదర్శి విష్ణు, జోనల్ ఇంఛార్జిలు నందు, నితీష్, శ్రీవర్ధన్, నగర సంయుక్త కార్యదర్శిలు అరుణ్, రాకేష్, సంహిత్, నగర కార్యకర్తలు అబ్దుల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యా, వైద్యం పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టండి

### భీమ్ ఆర్మీ జిల్లా అద్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్



రాజన్న సిరిసిల్ల,జూన్19( మనం న్యూస్): విద్యా, వైద్యంపేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని భీమ్ ఆర్మీ జిల్లా అద్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సంధర్బంగా మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ జిల్లా లోని ప్రైవేట్ హాస్పిటల్ లో కనీస వసతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగానడుస్తున్నాయని తెలిపారు.పేద ప్రజలు చిన్న జబ్బు తో హాస్పిటల్ కి వస్తే టెస్ట్ ల పేరుతో వేలాది రూపాయిలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లోఅధక పీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. విద్యార్హత లేని ప్యాకల్టి తో స్కూల్ నడిపిస్తూ విద్యార్ధి తల్లిదండ్రులు లను మోసం చేస్తున్నారని అన్నారు. విద్యా, వైద్య పేరుతోజరుగుతున్న దోపిడీని తక్షణమే అరికట్టాలని కోరారు.

# పర్లపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని పని చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



కరీంనగర్బ్యూరో,జూన్19( మనం న్యూస్): పచ్చదనం పరిశుభ్రత విభాగాల్లో అవార్డు పొందిన పర్లపల్లి గ్రామం మిగిలిన అన్ని గ్రామపంచాయితీలకు ఆదర్శంగా నిలిచిందని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ కొనియాడారు.సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామం ఐఎస్ఒ9001 సర్టిఫికేట్ తో పాటు ప్లాస్టిక్ వేస్ట్ మరియు మేనేజ్మెంట్ లిక్విడ్ ఆండ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ విభాగాల్లో మరియు పరిశుభ్రత పచ్చదనం విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామంగా పర్లపల్లి నిలిచిందన్నారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయితిగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో జరిగిన పల్లెప్రగతి దినోత్సవంలో అవార్డును తీసుకోని రాష్టానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ గ్రామాన్ని మరిన్ని గ్రామాలు ఆదర్శంగా తీసుకోని ఆదిశగా కృషిచేయాలని కోరారు. ఈ సందర్బంగా గ్రామాన్ని పరిశుభ్రత, పచ్చదనంతో ఉండేలా కృషిచేసిన గ్రామ సర్పంచ్ మాదాడి భారతి నర్సింహారెడ్డి, యంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్, యంపిడిఓ రవీందర్ రెడ్డిలను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంపీపీ వనితా దేవేందర్ రెడ్డి,సర్పంచ్ మాదాడి భారతి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 17వ పోలీస్ బెటాలియన్‌లో హరితోత్సవం



రాజన్న సిరిసిల్ల,జూన్19 (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణంలోని17వ పోలీస్ బెటాలియన్ లో సోమవారం తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లోభాగంగా హరితోత్సవం జరిపారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునిసిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి విచ్చేసి నూతనంగా ఏర్పాటు చేసిన నర్సరీని ప్రారంభించారు. హరితోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ పెద్ద ఎత్తున్న మొక్కలను నాటడంతోనే పర్యావరణంలోని ఆక్సిజన్ స్థాయిలను పునరుద్ధరించడం సాధ్యమవుతుందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురువాలంటే అందరూ మొక్కలను నాటి అడవుల శాతం పెంచాలని ఆకాంక్షించారు.మొక్కలు నాటడం వల్ల పర్యావరణానికి కలిగే ప్రయోజనాలను వివరించారు. అధికారులు మరియు సిబ్బంది అందరూ పలురకాల మొక్కలు జామ, మామిడి, బాదాం, రావి, మందారం బొప్పాయి,రణపాల,ఎర్రచందనం మెదలైన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ లు యమ్. పార్థసారథి రెడ్డి నారాయణ ,9వ వార్డ్ కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ , స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి చదరంగ టోర్నమెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జడ్పీ సీఈవో

కరీంనగర్,జూన్19 (మనం న్యూస్): జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ , అండర్-13 వేరు వేరు కేటగిరీలలో జరిగే చెస్ టోర్నమెంట్ పోస్టర్ ను సోమవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జడ్పీ సీఈవో ప్రియాంక కర్ణన్ ఆవిష్కరించారు. ఈనెల 24, 25 తేదీలలో బైపాస్ రోడ్డు బొమ్మకల్లులోని 'వి కన్వెన్షన్' లో ప్రతిష్టాత్మకంగా ఈ టోర్నమెంట్ జరగనున్నట్లు జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి కనకయ్య, టోర్నమెంట్ డైరెక్టర్ కంకటి అనూప్ తెలిపారు. మొత్తం 50 వేల రూపాయల నగదు బహుమతులు, సుమారు 32 ట్రోఫీలతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ టోర్నమెంట్ కు ఔత్సాహికులైన క్రీడాకారులు ఈనెల 20వ తేదీలోపు రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. ఓపెన్ కేటగిరిలో 600 రూపాయలు, అండర్-13 కేటగిరీలో 500 రూపాయలు ఫోన్ పే (8341206989 / 9160160161) ద్వారా చెల్లించి రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు.ఈ టోర్నమెంట్ కు సహకారం అందిస్తున్న 'వీ కన్వెన్షన్' యాజమాన్యానికి, వెంకట్ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.అనూష్ కుమార్, కుమార్,అరుణ్ ,సృజన్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై సత్వరమే పరిష్కారం చూపాలి

### కలెక్టర్ అనురాగ్ జయంతి



రాజన్న సిరిసిల్ల,జూన్19( మనం న్యూస్): ప్రజావాణి ఫిర్యాదులపై సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.సోమవారం కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 17 ఫిర్యాదులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుందని అన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించి, అట్టి దరఖాస్తులకు సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కరీంనగర్,జూన్19( మనం న్యూస్): నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాచౌక్ వద్ద రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ నగర ,కాంగ్రెస్ అధ్యక్షులు కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఖార్ఖనగడ్డ వృద్ధాశ్రమంలో దండి రవీందర్,మెరాజ్ ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.ఖరీముల్లాషా దర్గా వద్ద జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు తాజ్, నగర మైనారిటీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అఖిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. హౌసింగ్ బోర్డులోని వృద్ధాశ్రమంలో నెల్లి నరేష్,లయక్ ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాలలో అంజన్ కుమార్,శ్రవణ్ నాయక్,కొరివి అరుణ్ కుమార్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,చర్ల పద్మ,బోనాల శ్రీనివాస్,గడ్డం విలాస్ రెడ్డి,షబానా మహమ్మద్,పోరండ్ల రమేష్,ఊరడి లత,మెతుకు కాంతయ్య,ఎండి చాంద్,షేక్ షెహెన్ష,ఎజ్రా దేవ్,కంకణాల అనిల్ కుమార్,ఎగ్గడి శారద,ముక్క భాస్కర్,దన్న సింగ్, సలిమొద్దిన్, అష్రాఫ్,బొబ్బిలి విక్టర్,నదిమ్,అన్న జ్యోతి,ఎజ్రా దేవ్,ముల్కల కవిత,హనీఫ్, ఆంజనేయులు,సాయిరాం, ముల్కల యోనా తదితరులు పాల్గొన్నారు.

## ఆకుపచ్చ తెలంగాణే లక్ష్యం

రామగిరి,జూన్ 19 మనం న్యూస్ : మొక్కలు,వృక్షాలు మానవ మనడగకు ఎంతగానో దోహదపడుతాయని ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్,సర్పంచ్ గంట పద్మ వెంకటరమణారెడ్డిలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం తొమ్మిదో విడుత హరితహారం కార్యక్రమం నిర్వహించగా కల్వచర్ల గ్రామంలో ఎంపిపి,సర్పంచ్‌లు మొక్కలు నాటారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రమంతా పచ్చదనంతో కళకళలాడాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమం రూపొందించారని పేర్కొన్నారు. తెలంగాణను ఆకుపచ్చని వనంగా మార్చేందుకు సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని,సీఎం కేసీఆర్ మానస పుత్రికైన హరితహారం కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వారు సూచించారు. తెలంగాణలో 33 శాతం పచ్చదనం ఉండాలనే లక్ష్యంతో పెద్ద



ఎత్తున మొక్కలు నాటడానికి ప్రభుత్వం హరితహారం కార్యక్రమం చేపట్టిందన్నారు. అధికారులు,ప్రజాప్రతినిధులు,ప్రజలతో కలిసి మొక్కలు నాటుదాం.వాటిని సంరక్షిద్దాం అనే నినాదంతో ముందకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,ఉపసర్పంచ్ వేము కనకయ్య, ఆశా వర్కర్లు,అంగన్వాడీ టీచర్స్,వివో సభ్యులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ప్రతి మనిషికి అవసరమైన ప్రాణవాయువుకు పచ్చని చెట్లే మూలం

- 8 విడతలలో 5 కోట్లకు పైగా మొక్కలు నాటాం

- గ్రామపంచాయతీ,మున్సిపాలిటీలలో 10 శాతం గ్రీన్ బడ్జెట్ నిధుల కేటాయింపు

- జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ






పెద్దపల్లి,జూన్ 19 మనం న్యూస్ : మనిషి తన జీవితకాలంలో కనీసం 8 చెట్లను పెంచాలని,మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సోమవారం అంతర్గాం మండలంలోని కుందనపల్లి జిపి పరిధిలో గల రైల్వే బ్రిడ్జ్ వద్ద ఉన్న కన్నాల అటవీ బ్లాక్ లో నిర్వహించిన తెలంగాణ హరితోత్సవ వేడుక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి పాల్గొన్నారు.కుందనపల్లిలోని కన్నాల రిజర్వ్ ఫారెస్ట్ లో విద్యార్థిని,విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్,రామగుండం ఎమ్మెల్యే మొక్కలు నాటారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమం కింద పచ్చదనం పెంపొందించేందుకు జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాల పై రూపొందించిన గ్యాలరిని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ సుదీర్ఘ పోరాట ఫలితంగా సాధించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో 9 సంవత్సరాలుగా జరుగుతున్న అభివృద్ధి పనులు వివరించేందుకు ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను 21 రోజుల పాటు పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహిస్తుందని,అందులో భాగంగా హరితోత్సవం వేడుకలు నిర్వహిస్తున్నాట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ కవర్ పెంచేందుకు 2015 లో తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. భూమిపై ఉన్న సమస్త ప్రాణులకు జీవాధారమైన ప్రాణవాయువు ఆక్సిజన్ ను చెట్లు అందిస్తాయని కలెక్టర్ తెలిపారు. తన జీవిత కాలంలో ప్రతి మనిషి ఆక్సిజన్ అవసరం ఉన్నందున కనీసం 8 చెట్లు పెంచాలని కలెక్టర్ తెలిపారు. పర్యావరణంలో చెట్లు తగ్గిపోతే కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని,కార్బన్డయాక్సైడ్ పెరిగి మన ఊపిరితిత్తులపై ప్రభావం పడుతుందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా లో పరిశ్రమలు,కోల్డ్ బెల్ట్ ఉన్నందున మరింత విస్తృతంగా గ్రీన్ కవర్ పెంచాల్సిన అవసరం ఉందని,దీనికోసం అటవీశాఖ,గ్రామీణ అభివృద్ధి శాఖ,మున్సిపాలిటీలు సమన్వయంలో ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను భాగస్వామ్యం చేస్తూ గత 8 విడతలలో జిల్లాలో 5 కోట్లకు పైగా మొక్కలు నాటామని అన్నారు. హరితహారం క్రింద నాటేందుకు అవసరమైన మొక్కలను మనమే తయారు చేసుకునే దిశగా ప్రతి గ్రామంలో,మున్సిపాలిటీలో నర్సరీలను ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠ శాలలో,గ్రామపంచాయతీ ఆవరణలో ప్రభుత్వ కార్యాలయాల్లో,రోడ్డులకు ఇరువైపులా పెద్ద ఎత్తున మొక్కలు నాటుతున్నామని తెలిపారు. హరితహారం కింద నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ట్రాక్టర్,ట్యాంకర్ లతో మొక్కలకు వాటరింగ్ చేస్తున్నామని,ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మన జిల్లాలో 235 ఎకరాలలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసి విస్తృతంగా మియావాకి పద్ధతి ద్వారా మొక్కలు నాటామని అన్నారు. ప్రజల భాగస్వామ్యంలో హరితహారం ద్వారా పచ్చదనం గణనీయంగా పెరిగిందని,ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో సైతం మొక్కలు పెంచడానికి,వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ రామగుంగం ప్రాంతంలో పరిశ్రమల వల్ల అధికంగా కాలుష్యం ఉంటుందని,మిగిలిన ప్రాంతాల కంటే ఇక్కడ విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని ఆయన



పేర్కొన్నారు.సీఎం కేసీఆర్ ప్రణాళిక బద్ధంగా చేసిన కృషి ఫలితంగా ఎడారిగా ఉన్న ప్రాంతంలో పచ్చదనం వస్తుందని,ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా హరితహారం కార్యక్రమం అమలు చేశామని,ఇంటింటికి అవసరమైన అన్ని రకాల మొక్కలను పంపిణీ చేస్తామని,మొక్కల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. మన భవిష్యత్తు తరాలకు నివాస యోగ్యమైన పర్యావరణాన్ని అందించడం కోసం సీఎం కేసీఆర్ తలపెట్టిన గొప్ప కార్యక్రమం తెలంగాణకు హరితహారం అని,దీనివల్ల దాదాపు 7.7 శాతం గ్రీన్ కవర్ పెరిగినట్లు కేంద్ర అటవీశాఖ పేర్కొనడం మన పనితీరుకు నిదర్శమని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో,మున్సిపాలిటీలలో పచ్చదనం పెంచేందుకు స్థానిక సంస్థల బడ్జెట్లలో 10 శాతం గ్రీన్ బడ్జెట్ గా కేటాయించాలని సీఎం కేసీఆర్ నిబంధన విధించారని,దీని వల్ల గ్రామాలలో,పట్టణాలలో నర్సరీలు ఏర్పాటు చేసి స్వశక్తి మహిళా సంఘాలకు లాభం చేకూరుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేసుకొని,బ్లాక్ ప్లాంటేషన్,అవెన్యూ ప్లాంటేషన్,అటవీ పునరుద్ధరణ వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశామని,దీని ఫలితంగా ఫారెస్ట్ సర్వే ఇండియా అనే కేంద్ర సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్ కవర్ గణనీయంగా పెరిగిందని అన్నారు. మన గ్రామాలలో ఏర్పాటు చేసిన పల్లెప్రకృతి,బృహత్ పల్లె ప్రకృతి వనాలను,నీతి ఆయోగ్ థింక్ ట్యాంక్ అభినందిస్తూ మిగిలిన రాష్ట్రాలను అనుసరించాల్సిందిగా సూచించిందని,స్థానిక సంస్థల్లో 10 శాతం నిధులు గ్రీన్ బడ్జెట్ కేటాయించి పచ్చదనం పెంచే దిశగా పనిచేయడం జరుగుతుందని అన్నారు. మన పరిసరాలలో పెరుగుతున్న పచ్చదనం పట్ల మనకు బాధ్యత కల్పించే దిశగా ప్రభుత్వం హరిత నిధిని ఏర్పాటు చేసిందని,హరిత నిధి ముఖ్యమంత్రి దగ్గర నుంచి ప్రతి ప్రభుత్వ ఉద్యోగి,విద్యార్థులు,టీచర్లు,కాంట్రాక్టర్లు,వివిధ వర్గాల వారు కొంత శాతం నిధులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంతర్గాం జడ్పిటిసి ఆముదం నారాయణ,రామగుండం మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు,జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్,జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఎఫ్ఆర్ఓలు సిహెచ్ నాగయ్య, వి.శ్రీనివాస్‌రావు, విద్యార్థిని, విద్యార్థులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సమాజ మార్గ నిర్దేశకులు జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే

## ఘనంగా జ్యోతిబా సావిత్రిబాయి పూలే విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ

సుల్తానాబాద్,జూన్ 19 మనం న్యూస్ : సమాజ మార్గ నిర్దేశకులు జ్యోతిబా సావిత్రిబాయి పూలే లని వారి ఆశయ సాధక కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత రమేష్‌గౌడ్,ఎంపీపీ బాలాజీరావు అన్నారు. సోమవారం సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయం ముందుగల డివైడర్ల వద్ద నూతనంగా ఏర్పాటు చేయనున్న జ్యోతిబా సావిత్రిబాయి పూలే ఆదర్శ దంపతుల విగ్రహ ప్రతిష్ఠ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరక్షరాస్యతతో ఏమి సాధించలేమని ఆనాడే వారు ఎన్ని అవమానాలను ఎదుర్కొన్న విద్య వ్యాప్తి చేయుటకు పూనుకొని తమ ప్రాణాలు సైతం అర్పించి నేడు ఆదర్శ మహనీయులుగా మిగిలిపోయారని అన్నారు. అలాంటి మహనీయుల విగ్రహ ప్రతిష్టాపన చేయడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. రానున్న రోజులలో మహనీయుల విగ్రహ ప్రతిష్టాపనలు చేసుకొని ముందుండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ సభ్యులు మాజీ ఐల రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్‌గౌడ్,మహనీయుల ఆశయ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరు కైలాసం ,కుమ్మరి సంఘం రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు తొర్రికొండ శ్రీనివాస్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు మేకల తిరుపతిరెడ్డి ,న్యాతరి ప్రభాకర్,పారుపల్లి గుణపతి,బిరుదు కృష్ణ,చింతల రాజు,పురం ప్రేమ్ చందర్‌రావు,సర్వర్ రాజేంద్రప్రసాద్,జ్యోతిబా సావిత్రిబాయి పూలే విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ చైర్మన్ ఉస్తేం శ్రీనివాస్,ముదిరాజ్ ఉపాధ్యక్షులు న్యాతరి శ్రీనివాస్,ఎండి హకీమ్,ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్‌గౌడ్,కోశాధికారి మంథని రమేష్,ప్రచార కార్యదర్శి కల్లేపల్లి దేవేందర్,నాగిశెట్టి నగేష్,రజక సంఘం అధ్యక్షులు నిట్టూరి మైసయ్య,ప్రత్యేక ఆహ్వానితులు పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు యాదగిరి,బిజెపి పట్టణ అధ్యక్షులు కూకట్ల



నాగరాజు,సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు వేగోళం శంకర్‌గౌడ్‌తో పాటు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

## మట్టి ఇసుక దొంగకు ఓట్లు ఎలా వేస్తారు

## మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



కాల్వశ్రీరాంపూర్,జూన్ 19 మనం న్యూస్ : పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కేజీఎన్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం రోజున రాహుల్ గాంధీ 53 వ జన్మదిన వేడుకలను కేక్ కట్‌చేసి ఘనంగా జరుపుకున్నారు. రాహుల్ గాంధీ జనం జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం ప్రతి మండల కేంద్రాలలో కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాల్సిందిగా పిలుపుమేరకు కాల్వశ్రీరాంపూర్ గ్రామంలో అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు ముఖ్య కార్యకర్తలు కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు,ఉపసర్పంచులు సమక్షంలో గ్రామకమిటీని ఎన్నుకోవడం జరిగింది. కాల్వశ్రీరాంపూర్ మండలం కాల్వశ్రీరాంపూర్ గ్రామశాఖ అధ్యక్షునిగా సుదీర్ఘకాలం పార్టీలో పనిచేస్తూ ఎన్నో సేవలు అందించిన అల్లంల దేవేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా గోలి సుధాకర్,కాల్వశ్రీరాంపూర్ గ్రామ యూత్ అధ్యక్షులుగా రానవేన క్రాంతి కుమార్,ప్రధాన కార్యదర్శిగా కొంత మధుకర్ ను ఎన్నుకున్నారు. టిపిసిసి ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సమక్షంలో సుమారుగా కాంగ్రెస్ పార్టీలో కాల్వశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సలు కులసంఘాల నుండి సుమారుగా 2300 మంది నీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తదనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవిలో ఉన్న లేకున్నా ఏ రాత్రి అయినా ఒక ఫోన్ కాల్‌తో స్పందించే వ్యక్తిని అని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను ప్రజలను రైతులను కడుపులో దాచుకొని కంటికి రెప్పలా అనునిత్యం కాపాడే వ్యక్తినని ఆయన అన్నారు. ఓట్ల సమయం వచ్చినప్పుడే మీ వద్దకు వచ్చి పలకరించే వ్యక్తి కావాలా అనునిత్యం చిన్న పెద్ద తేడా లేకుండా పలకరించే ఈ విజ్జన్న కావాలా తెలుసుకోవాల్సిన బాధ్యత మీ అందరిపైన ఉందని ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఎన్నికై తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న ఈ నియోజకవర్గ వర్గాన్ని గాని కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రాన్ని గాని మండలాన్ని ఏ ఒక్కరోజు కూడా పట్టించుకునే పాపాన పోలేదని,కాల్వశ్రీరాంపూర్, ఓదెల, సుల్తానాబాద్ మండలాల్లోని మట్టిని ఇసుకను అమ్ముకున్న దొంగ అని ఈ సందర్భంగా విమర్శించారు. అంతేకాకుండా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కనీసం ఒక్కరోజు కూడా ఆ కేంద్రాల వైపు చూడకుండా రైసు మిల్లర్లతో కుమ్మక్కై 42,43,44 కిలోలు కేంద్రాల్లో కాంటాలు పెట్టినా కూడా పట్టించుకోక అదేవిధంగా మిల్లర్లు తరుగు పేరుతో దోపిడి చేసినా కూడా ఏనాడు కూడా రైతుల కోసం మాట్లాడని ఈ దద్దమ్మ దొంగ ఎమ్మెల్యేను నమ్మాల్నా,పదవిలేకున్నా రైతుల కోసం అహర్నిశలు శమిస్తూ కలెక్టర్‌ను కలిసి ఈ దోపిడిని అపాలంటూ రైతుల కోసం కృషి చేసిన వ్యక్తిని గెలిపియాల్నా ఆలోచించుకునే సమయం ఆసన్నమైందని వారు ఈ సందర్భంగా గుర్తుచేశారు. అదేవిధంగా శ్రీ వెంకటేశ్వర కళ్యాణానికి మిల్లర్ల వద్ద 20 లక్షల రూపాయలు తీసుకొని దేవుని పేరుచెప్పి మోసం చేసిన వ్యక్తి,పందిళ్ళలో మట్టి తీయడానికి 50 లక్షల రూపాయలు దోచుకున్న వ్యక్తి నీవు కాదా అని విమర్శించారు. నేను ఎమ్మెల్యే ఉన్న సమయంలో నీలం పైలాన్ తుఫాన్లో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తే కనీసం ఈ తొమ్మిది సంవత్సరాలలో ఈ రైతుకైనా నష్టపరిహారం ఇప్పించావా అని ఎద్దేవా చేశారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్ళను ఇప్పించిన ఘనత కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీది అని,9 సంవత్సరాలలో మండల కేంద్రంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్రూములను కనీసం పూర్తిచేయని ఘనత నీకే దక్కుతుందని ఆయన అన్నారు. అవసరం లేకున్నా సేమియా వాగుపై గ్రామసభల తీర్మానం లేకుండా 22 కోట్లతో అధికారుల పర్యవేక్షణ లేకుండా పూర్తిచేసిన చెక్ డ్యాములు అకాల వర్షానికి కొట్టుకుపోయిన కనీసం స్పందించని దద్దమ్మ ఎమ్మెల్యే నీవు అని ఈ సందర్భంగా ఆయన విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపల్లిలో దాసరి మనోహర్‌రెడ్డి చేస్తున్న అరాచక పాలన అంతమొందించి అనునిత్యం ప్రజల్లో ఉండే మీ విజ్జన్నను గెలిపించుకునే బాధ్యత మీ పైన ఉందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఎండి మునీర్,ఎంపిటిసి రావి సదానందం,మాజీ సర్పంచులు మాదాసి సతీష్, గాజనవీణ సదయ్య, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు ,కాల్వశ్రీరాంపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పులి ఇంద్రకరణ్‌రెడ్డి,మేడి అశోక్‌గౌడ్,రైతులు తదితరులు పాల్గొన్నారు.




## మంథని జేఎన్టీయూ ఎన్ఎస్ఎస్ వారం రోజుల ప్రత్యేక శిబిరం ప్రారంభం

రామగిరి,జూన్ 19 మనం న్యూస్ : మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల చెందిన ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం అధికారి ఆర్ దుర్గా రావు ఆధ్వర్యంలో వారం రోజులపాటు ప్రత్యేక శిబిరం రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం ప్రారంభమైంది. ప్రారంభ రోజున కేంద్ర,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఎన్ఎస్ఎస్ వాలంటరీలు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అవగాహన ర్యాలీని సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి,ముఖ్యఅతిథిగా హాజరై పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ముఖ్య కూడలివద్ద గ్రామస్థులను సమావేశ పరిచి సంక్షేమ పథకాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. వాలంటరీలు గ్రామపురవీధుల గుండా సంక్షేమ పథకాల సంబంధించిన ప్లాకార్లను పట్టుకొని ర్యాలీ చేశారు. రైతుబంధు,కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ హరితహారం,ధరణి,మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ, దళిత బంధు,బీసీ బంధు,రైతుబీమా వృద్ధాప్య పింఛన్లు,వికలాంగుల పింఛన్లు లాంటిపై గ్రామంలో ఇంటింటి కి తిరుగుతూ అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సాయంకాలం వాలంటరీలు ఎనర్జీ పొదుపు క్రింద గడపగడపకు తిరుగుతూ విద్యుత్ పొదుపుగా వాడుకునే విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి,పిడి పింగిలి కృష్ణారెడ్డి,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సదానందం, సెక్రటరీ ఆకాష్,వాలంటరీలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ హరితహారం పండుగ



రామగిరి,జూన్ 19 మనం న్యూస్ : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం రోజున సర్పంచ్ పల్లెప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ హరితహారం పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పల్లె ప్రకృతి వనం వద్ద నాటి,ముగ్గులు వేసి ఘనంగా తెలంగాణ హరితహారం వేడుకలను నిర్వహించారు. హరితహారం పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో చెట్ల సంఖ్య గణనీయంగా పెరిగి, అటవీ సంపద పెరుగుతుందని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పెండ్లి రమ్య,ఫీల్డ్ అసిస్టెంట్ సందేవేన జ్యోతికుమార్,ఎంఎల్‌హెచ్ పి కర్రవుల నవ్యశ్రీ,ఏఎన్ఎం మన్నాల రాణి,ఆశా వర్కర్లు అంగూరి విజయలక్ష్మీ,మెడ స్వరూప,పంజా శాంత,గడ్డం సునీత,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ పుట్టినరోజు వేడుకలు

ముత్తారం,జూన్ 19 మనం న్యూస్ : ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ బస్టాండ్ వద్ద వాయినాడు ఎంపీపీ రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు సోమవారం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం దోడ్డు బాలాజీ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ దేశానికి ప్రధానమంత్రి అయితేనే మన దేశం అభివృద్ధి పదంలో నడుస్తుందని అన్నారు. భారత్ జూడో యాత్ర ద్వారా దేశ ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ఆనాడు యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ నిర్భయ చట్టం మహిళా సాధికారత ఆహార భద్రత అనేక సంక్షేమ పథకాలను రూపకల్పన చేసినటువంటి వ్యక్తి రాహుల్‌గాంధీ అని అన్నారు. శ్రీధర్ బాబు నాయకత్వంతో రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి ఆవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, పెగడ కుమార్,ఆకోజ్ బక్కతట్ల కుమార్,ఎన్‌రెడ్డి జనార్దన్‌రెడ్డి,నరెడ్ల సదానందం,గుడి కొండల్‌రెడ్డి,గాదం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ సప్లిమెంటరీ మొదటి,ద్వితీయ పరీక్షలు

## ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

పెద్దపల్లి,జూన్ 19 (మనం ప్రతినిధి) : జిల్లాలో ఇంటర్ సప్లిమెంటరీ మొదటి,ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సోమవారం ఉదయం ఫిజికల్ సైన్స్ బ్రిడ్జి కోర్సు పరీక్షలో జనరల్,వొకేషన్ కలిపి(112) మంది ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష రాయాల్సి ఉండగా,జనరల్ అభ్యర్థులు (3) మందికి గాను(3) మంది గైర్హాజరు అయ్యారని,అలాగే వొకేషనల్(109) మందికిగాను (57) మంది హాజరుకాగా (52) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. మొదటి సంవత్సరం పరీక్షకు 50.9 శాతం హాజరయ్యారని,మాజీ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని,ప్రశాంతంగా పరీక్ష జరిగిందని అన్నారు. మధ్యాహ్నం జరిగిన ఇంటర్ రెండవ సంవత్సరం ఫిజికల్ సైన్స్ పేపర్-2 పరీక్షలో వొకేషనల్(16) మంది పరీక్ష రాయాల్సి ఉండగా(13) మంది హాజరు కాగా(3) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. రెండవ సంవత్సరపు ఇంటర్ పరీక్షలకు 81.3 శాతం హాజరయ్యారని,మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని,ప్రశాంతంగా పరీక్ష జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటన లో తెలిపారు.

## ఇసుకాసురులపై సామాన్యుల విజయం



వీణవంక-జూన్19(మనం న్యూస్): ఇసుక అక్రమ రవాణాపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజావాణికార్యక్రమంలో మండలానికి చెందిన సామాజిక కార్యకర్తలు సంది సురేందర్‌రెడ్డి,ముదిగంటి వెంకట్‌రెడ్డి, మార్వాడి సుదర్శన్ లు దరఖాస్తు చేయగా జిల్లా కలెక్టర్ ఆర్.వి కర్ణన్ సానుకూలంగా స్పందించి అక్రమ ఇసుక త్రవ్వకాలు, రవాణాపై ఎట్టకేలకు సుప్రీం కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని స్థానిక అధికారులకు, జిల్లాలోని ఎనిమిది క్వారీలలో కొనసాగుతున్న అక్రమ మైనింగ్ ,రవాణాను నిలిపివేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు.

## మృతురాలి కుటుంబానికి భరోసా కల్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి



ముత్తారం,జూన్ 19 మనం న్యూస్ : ముత్తారం మండలంలోని ఓ డేడు గ్రామానికి చెందిన కలికోట శ్రీనివాస్ భార్య సుష్మా ఆదివారం రోడ్డు ప్రమాదంలో మరణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి భూపాల్‌రెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులతో మాట్లాడి పోస్టుమార్టం చేపించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అతనితో పాటు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.